# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి


శనివారం | 9 | మార్చి | 2024 పేజీలు: 8




## మహాశివరాత్రి పర్వదినాన
# ఇదో గొప్ప అవకాశం

మిర్యాలగూడలో శివపార్వతుల విగ్రహాలు ఆవిష్కరించిన
మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
మంత్రి హోదాలో తొలిసారి మిర్యాలగూడకు..
పట్టణంలో భారీ ర్యాలీ... గజమాలతో ఘన సత్కారం


మిర్యాలగూడ, మార్చి 08, ( ప్రజా జ్యోతి ): మహాశివరాత్రి పర్వదినాన ఆదిదంపతుల విగ్రహావిష్కరణ చేయడం పూర్వజన్మ సుకృతం అని రోడ్డు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని చైతన్య నగర్ బోటింగ్ పార్క్ వద్ద నెలకొన్న ఉమామహేశ్వర ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలను మహాశివరాత్రి పర్వదినమైన శుక్రవారం నాడు ఆవిష్కరించారు.మంత్రి హోదాలో మొట్టమొదటిసారి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కొందుర్ జయవీర్ రెడ్డితో కలిసి మిర్యాలగూడకు విచ్చేసిన కోమటిరెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున ర్యాలీ గా స్వాగతం పలికారు.గజ మాలతో సత్కరించారు.సాగర్ రోడ్డు నుండి ర్యాలీగా బయలుదేరి దేవాలయం వద్ద ఆదిదంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవకుడిగా ఉన్న ప్రస్తుత మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఉమామహేశ్వర ఆలయాల వద్ద విగ్రహాల ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కార్యక్రమానికి తనను ఆహ్వానించారని. విగ్రహాల ఆవిష్కరణకు కూడా తానే వస్తానని అప్పుడే మాట ఇచ్చానని. ఆ దేవదేవుని దయవల్ల శివరాత్రి పర్వదినాన ..మిగతా 2లో



# అన్నా...నేను వస్తనే.... మీ పార్టీలోకి!

### గత అక్రమాలు బయటపడకుండా కొందరు.... రాజకీయ భవిష్యత్తు కోసం మరికొందరు....! కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యేందుకు సన్నాహాలు...!

మిర్యాలగూడ,మార్చి 08, ( ప్రజా జ్యోతి ): అన్నా నేను మీ పార్టీలోకి వస్తేనే... జర ఎమ్మెల్యే గారికి చెప్పి ఒప్పించండే... కొందరు...! అన్నా మీకు తెలుసుగా తప్పక ఆ పార్టీలో ఉన్నాం కానీ.. ఎలక్షన్ల లో మీ వాడికే సహకరించాం... ఇగ గిప్పుడు మీ పార్టీలోకి వస్తానే.... కొందరు కోవర్టు నాయకుల తీరు.ఇది మిర్యాలగూడ నియోజకవర్గంలో కొందరు బిఆర్ఎస్ పార్టీ ..మిగతా 2లో



## నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా
# రఘువీర్ రెడ్డి ఖరారు

### మహాశివరాత్రి పర్వదినం జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు చల్లని కబురు చెప్పిన అధిష్టానం
### ఫలించిన ప్రజాజ్యోతి జోష్యం

నిడమనూరు,మార్చి08 (ప్రజాజ్యోతి):నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డిని ఏఐసిసి అధిష్టానం శుక్రవారం సాయంత్రం ప్రకటించింది. శుక్రవారం ప్రకటించిన తెలంగాణలోని నాలుగు పార్లమెంట్ స్థానాల్లో నల్గొండ స్థానం నుంచి రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డికి అధిష్టానం ఖరారు చేశారు.నల్లగొండ పార్లమెంటు స్థానంకుందూరు రఘువీర్ రెడ్డికే దక్కుతుందన్న విషయం “ప్రజాజ్యోతి” పత్రిక రెండు రోజుల ముందే ప్రచురణ విషయం పాఠకులకు విదితమే...నల్గొండ పార్లమెంటు టికెట్ కోసం 9 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో జానారెడ్డి, ఆయన తనయుడు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, పటేల్ రమేష్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూతురు శ్రీనిధి రెడ్డి, గుమ్ముల మోహన్ రెడ్డి, హుజూర్‌నగర్‌కు ..మిగతా 2లో

# మొక్కల సంరక్షణ మన అందరి భాధ్యత

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 08(ప్రజాజ్యోతి):మొక్కల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు.శుక్రారం వాటరింగ్‌డేను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్‌లో మొక్కలకు నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్నందున మొక్కలకు ప్రతిరోజూ నీటిని అందించి సంరక్షించాలని సూచించారు.అధికారులతో పాటు సమాజం కూడా భాధ్యత తీసుకోవాలన్నారు.అప్పుడే ప్రతి మొక్క బతుకుద్దని తెలిపారు.పట్టణాలలో మున్సిపల్ కమీషనర్‌లు,గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారంలో ఒక్కరోజైన ప్రతి మొక్కకు నీరు అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచాంచారు.

# అన్నా...నేను వస్తనే.. మీ పార్టీలోకి!

మొదటి పేజీ తరువాయి...

నాయకుల వ్యవహార శైలి...అప్పటి అధికార బి ఆర్ ఎస్ పార్టీ అండతో... విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడ్డ నాయకులు.. తమ అక్రమాలు బయటపడకుండా కాపాడుకునేందుకు కొందరు....! తమ రాజకీయ భవిష్యత్తు కోసం, పదవుల కోసం అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయ్యేందుకు మరికొందరు... తమకు అనుకూలమైన వారితో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. మిర్యాలగూడ నియోజకవర్గం పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ వ్యాపారాలే కాదు రాళ్ళు,మట్టి కూడా బంగారమే కాసులు కురిపించే కల్పతరువులే... ఈ నేపథ్యంలో దాదాపు దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అండదండలతో కొందరు నాయకులు విచ్చలవిడిగా రెచ్చిపోయి ఏధేచ్ఛగా అక్రమాలకు పాల్పడ్డారు. అందులో దాదాపుగా అనేకమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి అప్పటి టిఆర్ఎస్ లోకి వలస వెళ్లిన వారే ఉండటం గమనార్హం.కాగా ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తుండటంతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క స్థానం మినహా అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ ప్రభంజనం మరో దశాబ్ద కాలం పాటు ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అనేకమంది నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పలు మండలాలకు చెందిన నాయకులు పెద్దలు జానారెడ్డిని ఆశ్రయిస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం. కాదా గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ నాయకులపై, కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడ్డారని, అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని కార్యకర్తలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. తిరిగి బీఆర్ఎస్ నాయకులను పార్టీలో చేర్చుకుంటే సహించబోమంటూ సోషల్ మీడియా వేదికలుగా ప్రకటిస్తున్నారు.

### ఎంపీగా రఘువీర్ టికెట్‌తో మారనున్న సమీకరణాలు

నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డికి టికెట్ కేటాయిస్తూ అధిష్ఠానం ఆమోద ముద్ర వేయడంతో, జిల్లా రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారనున్నట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు (గో పి) ల్లా కాచుకు కూర్చున్న వారంతా కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరే అవకాశం ఉన్నట్లు జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తుంది. రాజకీయాలలో శాశ్వత శత్రువులు.. మిత్రులు ఉండరనే నానుడిని అనుసరించి గెలుపు మార్గాల కోసం ప్రత్యర్థి పార్టీల నాయకులను చేర్చుకుంటారో... కార్యకర్తల అభీష్టం మేరకు బి ఆర్ఎస్ గో పి లను పక్కన పెడతారో... అతి త్వరలోనే వెల్లడి కానుంది....

# మహాశివరాత్రి పర్వదినాన ఇదో గొప్ప అవకాశం

మొదటి పేజీ తరువాయి...

విగ్రహాలను ఆవిష్కరించే భాగ్యం కలిగిందన్నారు. దక్షిణ భారతంలోనే అత్యధిక మెజార్టీతో రఘువీర్ రెడ్డిని గెలిపించాలి:– విగ్రహాల ఆవిష్కరణ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన శివ భక్తుడైన కుందూరు రఘువీర్ రెడ్డికి నల్లగొండ ఎంపీ స్థానం ఖరారు చేస్తూ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం శుభ పరిణామం అన్నారు. దేశంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన స్థానంగా నల్లగొండకు పేరు ఉందని, ఎమ్మెల్యేలు మంత్రులు కలిసికట్టుగా పనిచేసి పార్లమెంటులోనే రావి నారాయణరెడ్డి ని మించిన మెజారిటీ సాధించాలనికోరారు. గత ప్రభుత్వం నిరంకుశ పాలన చేపట్టిందని తమది ప్రజాపాలన అని అన్నారు. గతంలో ఎంపీ నైనా తనకే సచివాలయంలోకి అనుమతి లేదని, కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సామాన్యుడు కూడా మంత్రి చాంబర్ లోకి, ప్రగతి భవన్లోకి వెళ్లే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు హామీ ఇవ్వని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ), కుందూరు జయ వీర్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రఘువీర్ రెడ్డి ఖరారు

మొదటి పేజీ తరువాయి...

చెందిన నాగన్న, నర్సిరెడ్డి పార్లమెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.కానీ టికెట్ కోసం ప్రధానంగా పోటీ జానారెడ్డితో పాటు తనయుడు రఘువీర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి మధ్య నెలకొంది. ఇదిలా ఉంటే పటేల్, రఘువీర్ ఇద్దరు కూడా సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. దీంతో పటేల్ రమేష్ రెడ్డికి కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీగా అవకాశం తప్పకుండా కల్పిస్తానని రేవంత్ రెడ్డి, జానారెడ్డి లు హామీ ఇచ్చి నచ్చ చెప్పినట్లు సమాచారం. హామీ పట్ల సంతృప్తి చెందిన రమేష్ రెడ్డి రఘువీర్ రెడ్డికే టికెట్ కేటాయించాలని పార్టీకి ప్రతిపాదన చేసినట్లు సమాచారం.అంతేకాకుండా పార్లమెంటు పరిధిలో ఉన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కూడా రఘువీర్ పేరును ప్రతిపాదన చేసినట్లు సమాచారం. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, జానారెడ్డి, రఘువీర్‌తో కూడా సన్నిహిత సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. నాగార్జునసాగర్, మిర్యాలగూడ ,దేవరకొండ నియోజకవర్గాలలో కుందూరు కుటుంబానికి బలమైన క్యాడర్ ఉన్న విషయం అందరికీ తెలిసిందే. పార్లమెంటు పరిధిలో రఘువీర్ రెడ్డికి యూత్ ఫాలోయింగ్‌లో కూడా మంచి క్రేజ్ ఉంది.

### 2014నుంచి టికెట్ ఆశిస్తున్న రఘువీర్ రెడ్డి

కుందూరు రఘువీర్ రెడ్డి తెలంగాణ ఏర్పడనాటి నుంచి అంటే 2014 నుంచి మిర్యాలగూడ శాసనసభ టికెట్ ఆశిస్తూ వస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు 2014లో నల్లమోతు భాస్కరరావుకు, 2018 లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు టికెట్ కేటాయించడంతో అధిష్ఠానం ఆదేశాల మేరకు పార్టీ కోసం పనిచేశారు. గత డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో కూడా పార్టీ బిఎల్ఆర్‌కు టికెట్ కేటాయించడంతో అధిష్ఠానం నిర్ణయాన్ని కట్టుబడి ఉండి ఆయన గెలుపునకు పనిచేయడంతో పాటు ఆర్థికంగా కూడా జిల్లాలో కొంతమంది ఎమ్మెల్యేలకు సహకారం అందించిన విషయం బహిరంగ రహస్యమే.



### రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ స్థానం గెలుపు ఖాయం...

నల్గొండ పార్లమెంటు పరిధిలో సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తప్ప, మిగతా ఆరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా భారీ మెజార్టీతో విజయం సాధించారు.. మూడున్నర లక్షల మెజార్టీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ఉంది. అంతేకాకుండా ఈ పార్లమెంటు పరిధిలోనే ఇద్దరు మంత్రులు ఉండడం కూడా గెలుపు అత్యంత సునాయసమని చెప్పొచ్చు.

-కుందూరు రఘువీర్ రెడ్డికి ఎంపీ టికెట్ కేటాయించడంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆనందంతో బాణాసంచాకాలుస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.కుందూరు రఘువీర్ రెడ్డికి ఎంపీ టికెట్ ఖరారు కావడంతో జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారనున్నాయి. టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరేందుకు కాచుకు కూర్చున్న అనేకమంది నాయకులు పార్టీలో చేరే అవకాశం ఉంది. ఇప్పటికే అనేకమంది పార్టీలో చేరేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దాయన , కుందూరు జానారెడ్డి వద్ద మంతనాలు కొనసాగిస్తున్నారు. ఇక ఎంపీ టికెట్ ఖరారు కావడంతో భారీగా కాంగ్రెస్ లోకి వలసలు చేరే అవకాశం భారీగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

### నల్లగొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి బయోడేటా...

-వయస్సు - 44
-విద్యార్హత - డిగ్రీ
-వృత్తి -వ్యాపారం
-భార్య పేరు–లక్ష్మి,ఇద్దరు పిల్లలు ఈశాన్వి,గౌతమ్ రెడ్డి
-కుందూరు రఘువీర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం
-2009లో యూత్ కాంగ్రెస్ స్టేట్ మెంబర్ గా
- 2014లో పీసీసీ సభ్యుడిగా,
-2018 లో పీసీసీ సభ్యుడిగా,
-2021 పీసీసీ జనరల్ సెక్రెటరీ గా పార్టీ పదవుల్లో కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కుందూరు రఘువీర్ రెడ్డి సోదరుడు జయవీర్ రెడ్డిని నాగార్జునసాగర్ శాసనసభ్యుడిగా గెలిపించేందుకు తీవ్ర కృషి చేశారు. అదేవిధంగా దేవరకొండ, మిర్యాలగూడ నియోజకవర్గాలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో రఘువీర్ రెడ్డి కీలకపాత్ర పోషించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

గరిడేపల్లి మార్చి 08(ప్రజా జ్యోతి): శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకే లో జెడ్ పి హెచ్ స్కూల్ ఇన్చార్జి హెడ్ మాస్టర్ నళిని అధ్యక్షత జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ యం టి సి స్రవంతి శోభన్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఇంటి అవసరాలను చూసుకుంటూ కుటుంబ బరువు భాధ్యతలను చూసుకుంటున్న మహిళలకు అభినందనలను తెలియజేశారు.కె.వి.కె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త యన్ సుగంధి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని,కుటుంబ సభ్యుల అవసరాలు చూసుకుంటూ వ్యవసాయంలో ఉద్యోగాలలో మరియు ఇంటి దగ్గరే ఉంటూ స్వయం ఉపాధి పొందుతు పురుషులతో సమానంగా పనిచేసుకుంటూ మహిళా సాధికారతను పొందుతున్నారని తెలిపారు. మహిళలకు సలహాలు, సూచనలు తెలియజేస్తు పెరటి తోటల పెంపకం,కోళ్ళ పెంపకం, పుట్టగొడుగుల పెంపకం,కుట్టు మిషన్ మరియు పట్టుపురుగుల పెంపకం మొదలైన వాటి మీద కె వి కె లో శిక్షణ తీసుకుని వారి కుటుంబ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలన్నారు.మరియు వారి యొక్క ఆడపిల్లలకు బాల్య వివాహాలు



చేయకూడదని,వారికి ఉన్నత చదువులు చదివించి వారిని స్వశక్తితో ఎదిగే విధంగా చేయాలన్నారు.సి. హెచ్. నరేష్ (హార్టికల్చర్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ఆవశ్యకతను వివరించి,కేవికే లో జరుగుతున్న కార్యక్రమాలను తెలియజేసి అవి వారికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు.ఎ. కిరణ్ (మృత్తికశాస్త్ర విభాగం) మాట్లాడుతూ మహిళలు ఇంటి భాధ్యతలు చూసుకుంటూ బయట ఉద్యోగ భాధ్యలు నిర్వహించడంలో వారి యొక్క సేవలను కొనియాడారు.అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ మహిళా రైతులకు మరియు ఉపాధ్యాయినులకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఏ. కిరణ్ , సి.హెచ్. నరేష్, కె వి కె ఆఫీసు సిబ్బంది మరియు 65 మంది మహిళలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిండర్ స్టార్స్ ప్లే స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సమాజంలో మహిళలని అందరూ గౌరవించాలి...**
**అనిత కుమారి**
**ప్రిన్సిపాల్ స్మార్ట్ కిండర్ స్టార్స్ ప్లే స్కూల్**

కొండమల్లేపల్లి మార్చి 08 ప్రజా జ్యోతి: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. దేనిలో తక్కువ కాదు నేడు శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని కొండమల్లేపల్లి పట్టణంలోని స్మార్ట్ కిండర్ స్టార్స్ ప్లే స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కుమారి, డిసిసిబి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రసన్న జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలో ఎందరో మహిళలు రాజకీయ, పారిశ్రామిక, ఉద్యోగ, క్రీడ, సేవా రంగాలలో ఎంతో ఉన్నతంగా ఎదిగిన ఎంతోమంది మహిళలు ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుంటూ అన్నిరంగాలలో మహిళలు రానించి సమాజం లో ఎదగాలన్నారు. మహిళలు ఇంటి పనుల్లో, పిల్లల




పెంపకంలో, ఉద్యోగంలో, వివిధ రంగాలలో సమాజంలో మగవారికంటే ఎక్కువగా రానిస్తు మహిళలు సమాజంలో దేనిలో తక్కువకారని గుర్తుచేశారు. ప్రతి మహిళ ఇంటికి పరిమితం కాకుండా సమాజంలో ఏదో ఒక నచ్చిన రంగానికి ఎన్నుకొని ఆయారంగంలో ఎదగి సమాజంలోని





ఇతరులకు స్ఫూర్తిగా, మార్గదర్శిగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత కుమారి, డిసిసిబి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రసన్న జ్యోతి, టీచర్స్ లక్ష్మీ, విజయా, షాహినాజ్, కేర్ టేకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి: మహా శివరాత్రి సందర్భంగా కొండ మల్లేపల్లి పట్టణంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయం లో శుక్రవారం శివలింగాన్ని సందర్శించి ప్రత్యేక



పూజలు చేశారు. అదేవిధంగా కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి దోనియల గ్రామంలో శివాలయంలో నిర్వహించిన పూజలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారిని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని, ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ దూదిపాల వేణుధార్ రెడ్డి, టీపీసీసీ నాయకులు సిరాజ్ ఖాన్,మండల వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమాన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూడవత్ మంగ్య నాయక్, కొండ మల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బొడిగా శంకర్, కోట్ల జగదీష్, కందుల వెంకట్ రెడ్డి, బోడ అశోక్, అరుణ, జితేందర్, గురు స్వామి ప్రతాప్ రెడ్డి, అమృతరెడ్డి, రమేష్, లింగం, యాదగిరి, కొండల్, గణేష్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు గొలుసు దొంగల అరెస్ట్
## 2లక్షల విలువైన బంగారం, బైక్ స్వాదీనం

మిర్యాలగూడ, మార్చి 08, ( ప్రజా జ్యోతి ): జిల్లాలో పలుచోట్ల నేరాలకు పాల్పడుతున్న ఇద్దరు గొలుసు దొంగలను అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం నల్లగొండలో నివాసం



ఉంటున్న పాత నేరస్తులైన నిందితులు తిప్పర్తి మండలం గంగన్న పాలెం కి చెందిన ఈద సతీష్, పెదవుర మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన జింకల నాగరాజు వరుసకు బావ బామ్మర్దులు. వ్యసనాలకు బానిసై ఈజీగా డబ్బులు సంపాదించాలన్న ఆశ తో చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతూ జనవరి 10న నకిరేకల్ శివారులో పశువులు కాస్తున్న వృద్ధ మహిళ మెడలో బంగారు గొలుసు తెంపుకు పారిపోయారు, ఫిబ్రవరి 25న యలమగూడెం గ్రామంలో, మార్చి మూడో తారీఖున పెద్దగూడెం గ్రామంలో ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేస్తూ ద్విచక్ర వాహనంపైవచ్చి గొలుసు తెంపుకొని పారిపోయే వారని తెలిపారు. వరుస సంఘటనలపై స్పందించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో నిందితులు పట్టుపడ్డారని, వారి వద్ద సుమారు 2.20 లక్షల విలువైనబంగారం, ఒక బైక్,రెండు సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వీరిపై ఉమ్మడి జిల్లాలో అనేక కేసులు ఉన్నట్లు,తదుపరి విచారణలో తేలనునట్లు డిఎస్పీ తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన నాగార్జునసాగర్ సిఐ కె . బీసన్న, విజయపురి ఎస్సై ఎస్.సంపత్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ఆనంద్ యోగి , కానిస్టేబుళ్లు కిషన్, రాజు,కోటయ్య,రవి, నాగరాజు, హోంగార్డ్స్ మధు రాంబాబు, మట్టయ్య, వెంకటరామిరెడ్డి లను జిల్లా ఎస్పీ చందనా దీప్తి, డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజులు అభినందించారు.

## ఉద్యోగులపై హరీష్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట కన్వీనర్ దశరథ్ నాయక్**



మిర్యాలగూడ,మార్చి08, ( ప్రజా జ్యోతి ): రైతుబంధు డబ్బులు ఆపి ఏసి రూములో కూర్చునే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించింది అంటూ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు.శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికోసం నిరంతరం పాటు పడుతున్న ఉద్యోగులను హరీష్ రావు అవమానించడమే అని తెలిపారు. రైతుబంధు చెల్లింపుకు ఉద్యోగులు వ్యతిరేకం కాదనీ, కానీ రైతులకు ఉద్యోగుల జీతాలకు సంబంధం ఏంటని ప్రశ్నించారు.. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాల పై దుష్ప్రచారం చేసి ప్రజల్లో ఉద్యోగుల పట్ల వ్యతిరేకత తీసుకొచ్చే ప్రయత్నం చేసిందని ,ప్రస్తుతం హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు కూడా అలాగే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించటంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర కీలకం అనీ, మొత్తం ఉద్యోగులలో కొద్ది మంది పై స్థాయి ఉద్యోగులు మాత్రమే ఏసి రూములో కూర్చుని పని చేస్తారని, మెజారిటీ ఉద్యోగులు ,ఉపాధ్యాయులు క్షేత్ర స్థాయిలో, ఆఫీస్ లలో, పాఠశాలల్లో కనీస వసతులు లేని పరిస్థితుల్లో పనిచేసే విషయాన్ని మాజీ మంత్రి గుర్తించాలని సూచించారు.గత ప్రభుత్వం జీతాలు ఆలస్యంగా చెల్లించటం మూలంగా బ్యాంక్ లోన్లు సమయానికి కట్టలేక ఫైన్ చెల్లించారని, ప్రస్తుత ప్రభుత్వం దానిని సరిచేస్తుంటే హరీష్ రావు ఇలా ప్రజలను ఉద్యోగుల పైకి ఉసిగొల్పి ప్రయోజనం పొందాలనుకోవటం బాధాకరమనిఅన్నారు. ఇకనైనా ఇలాంటి మాటలు మానుకోవాలని హితవు పలికారు.సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపీ,కిషన్, లస్కర్, మక్లా నాయక్, శ్రీను, సైదానాయక్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## చీదెళ్ల పెద్దగుట్ట శివాలయం జాతర



పెన్ పహాడ్ మండలం మార్చి 08(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దగుట్ట శివాలయంలో అంగరంగ వైభవంగా మహాశివుని శివనామస్మరణలతో పెద్దగుట్ట శివాలయం మారు మోగింది. పురాతనములో ఉన్న శివాలయం కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిన దేవాలయానికి మాజీ ఎంపీటీసీ సభ్యులు గొల్లగోపుల వీరమ్మ గురవయ్య దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమము జరిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేవాలయంలో ప్రతి శివరాత్రికి పూజలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపినారు. ఇట్టి కార్యక్రమాలకు సహకరిస్తున్న గ్రామ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేసారు.అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలు చింత బిక్షం,గొల్ల గోపుల కిరణ్,మర్రిపల్లి సంతోష్, మామిడి సతీష్, తుమ్మల అనిల్, జాల గోపయ్య, సుంకిరెడ్డి రాంరెడ్డి, వేల్పుల లింగయ్య, జూలకంటి నాగలక్ష్మి మెకానిక్ గోపిరెడ్డి సహకారంతో



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి,జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, కీర్తి వెంకట్రావు,చిన్నపంగి తిరపయ్య, మర్రిపల్లి సీతారాములు, కొండమీది లక్ష్మయ్య, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శివుడి వేషధారణలో చిన్నారి

నాగారం మార్చి 8 ప్రజా జ్యోతి. నాగారం మండల కేంద్రంలోని కూరెళ్ళ చంద్రశేఖర్ శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు అక్షిత్ ని మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివుని వేషధారణలో అలంకరించారు. ఆరు నెలల బాలుని కి శివుడి వేషధారణ వేసి తల్లిదండ్రులు వారికి శివుడి పై ఉన్న భక్తిని చాటుకున్నారు.





## వక్ఫ్ బోర్డు చైర్మన్, ఎమ్మెల్సీ, ఆమెర్ అలీ ఖాన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

భువనగిరి,మార్చ్ 8 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని వివేరా హెూటల్ కు విచ్చేసిన తెలంగాణ,రాష్ట్ర వక్ఫ్ బోర్డు నూతన చైర్మన్ అజ్మతుల్లాహ్ హుస్సేన్,మరియు సియాసత్ పేపర్ ఎడిటర్,ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన, యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మరియు సభ్యులు

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి జిల్లా లో ఆక్రమణకు గురి అవుతున్న వక్ఫ్,భూములను కాపాడాలని కబ్జా చేసే,వారిపై కఠిన చర్యలు తీసుకోవలని కోరడం జరిగిందని అన్నారు.సానుకూ లంగా స్పందించిన చైర్మన్ వక్ఫ్ భూములు కబ్జా చేసే వారు,ఎంతటి వారైనా సరే, విడిచి పెట్టె ప్రసక్తే లేదని కబ్జా దారులపై వక్ఫ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.




ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి జిల్లా ఉపాధ్యక్షులు,ఎండీ ఇస్తియాక్ అహ్మద్,సభ్యులు,ఎండీ గయాజ్ ఉద్దీన్,ఎండీ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల

**త్రాగునీటి అవసరాల కోసం**

నిడమనూరు,మార్చి08(ప్రజాజ్యోతి):త్రాతగునీటి ఇక్కట్లకు తాత్కాలిక ఉపశమనం లభించనుంది. అందుకోసం సాగర్ డ్యాం నుంచి ఎడమ కాలువకు త్రాగు నీటి అవసరాల నిమిత్తం కృష్ణానది యాజమాన్య బోర్డు అధికారులు శనివారం ఉదయం నాగార్జునసాగర్ ఎడమ కాలువకు త్రాగునీటి అవసరాల కోసం శనివారం నుంచి పది రోజుల పాటు 3 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



# మహిళా సాధికారత సాధించాలి

**జ్యోతిబా పూలే కాలానికి నేటి కాలానికి చాలా మార్పు**

**బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర సభ్యురాలు దాయం ఝాన్సీ రెడ్డి**



తుంగతుర్తి మార్చి 8 (ప్రజా జ్యోతి) : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే మహిళా సాధికారత సాకారం అవుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దాయం ఝాన్సీ రెడ్డి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ....వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు మహిళల ప్రాధాన్యత ఉందన్నారు. ఉత్పత్తి రంగంలో మహిళా సాధికారతను సాధించేందుకు అడుగులు పడుతున్నాయన్నారు.మహిళల భాగస్వామ్యంతోనే ప్రపంచాభివృద్ధి సాధ్యమవుతుందనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. సమాజంలో ఎన్ని ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే శక్తి మంతులు కేవలం స్త్రీమూర్తులేనని తెలిపారు. సహనమే మహిళలకు బలమని, శ్రమతో దేనినైనా సాధించగలరని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ఎన్నో అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. సమాజంలో మన అందరి జీవితాలలో మహిళల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. పట్టణ ప్రాంతాలలోని మహిళలు అభివృద్ధి చెందినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఇంకా మహిళలపై అఘాయిత్యాలు, దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. జ్యోతిబాపూలే పాఠశాల స్థాపించినప్పటి కాలానికి నేటి కాలానికి చాలా మార్పు వచ్చిందని, నేటి మహిళలు విద్యతో పాటు దేశ రక్షణ విభాగంలో , ఇతర అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని తెలియజేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ఎన్నికలలో మహిళలు నిలబడి ఎన్నికవుతున్నారని, కానీ తమ విధులు స్వయంగా నిర్వహించలేక పోతున్నారని, స్వతహాగా రాజకీయాలు నిర్వహించే విధంగా మహిళలు ఎదగాలని అన్నారు. సమాజంలో ఇంకా కొంత మార్పు రావల్సిన అవసరం ఉందన్నారు. తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ముందుకు సాగినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. తల్లిగా భార్యగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళలు ఎంతో గొప్ప వారని కొనియాడారు.



## శివాలయాల వద్ద భక్తుల కోలాహలం

**శివనామ స్మరణలతో మారుమోగిన శివాలయాలు**

**రాచకొండలో బారులు తీరిన భక్తులు**

సంస్థాన్ నారాయణపురం, మార్చి 08, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శివాలయాల వద్ద భక్తుల కోలాహలం కనిపించింది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున భక్తులు శివాలయాలలో పూజల నిర్వహించారు. శివనామ స్మరణాలతో ఆలయాలు మారుమోగాయి. మహిళలు భారీ ఎత్తున ఆలయాలలో పూజలతో సందడి చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చి దేవాలయాలలో పూజలు చేస్తూ కిటకిటలాడారు. శంభో శివ శంభో, ఓం నమశ్శివాయ అంటూ భక్తులు నినాదాలు చేశారు. మండలంలోని రాచకొండ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయం, రామలింగేశ్వర స్వామి ఆలయంలో వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలి వచ్చి పూజలు చేశారు. ఎండోమెంట్ అధికారులు భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. రాచకొండలో దర్గా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పోలీసులు దేవాలయాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేశారు. సర్వేల్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామి, నాగ శివాలయంలో, గూజ్జ చెన్నకేశ్వరాలయంలో, పుట్టపాక, జనగాం శివాలయాలలో, సంస్థాన్ నారాయణపురం లోని ప్రాచీన శివాలయం, రామలింగేశ్వర స్వామి ఆలయాలలో, గుడి గుట్ట పైన ఉన్న రామలింగేశ్వర ఆలయంలో శివనామ స్మరణాలు మారుమోగాయి. ఆలయాలలో హెూమాలు, పూజలు కొనసాగాయి. అన్ని ఆలయాలలో శివపార్వతుల కల్యాణోత్సవాలు జరిగాయి. జిల్లా యువజన సర్వీసులు, పర్యాటక శాఖ అధికారి కీసరి ధనంజనేయులు, స్పెషల్ ఆఫీసర్ దీనదయాల్, ఎంపీ ఓ నరసింహారావు పంచాయతీ కార్యదర్శులు మాజీ సర్పంచులు రాచకొండ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయం, దర్గాలను సందర్శించి పర్యవేక్షించారు.



## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**శివరామ ఆలయానికి దేవతామూర్తుల పల్లకి బహుకరణ**

మునుగోడు మార్చి08(ప్రజా జ్యోతి): మహా శివరాత్రి రోజున పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శివరామ ఆలయములో శివరాత్రి వేడుకలు ఘనంగా



నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలోఆలయానికి చేరుకుని,ఆలయములో అభిషేకాలు,అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.మండల కేంద్రానికి చెందిన పెరుమాల్ల ప్రమోద్ కుమార్ లావణ్య దంపతులు ఆలయములో దేవతా మూర్తుల పల్లకి ఆలయానికి బహూకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్,ఆలయ కమిటీచైర్మెన్ పాల్వాయి చెన్నారెడ్డి,పాలకూరి నరసింహ గౌడ్, పెరుమాల్ల కృష్ణయ్య,సింగం కృష్ణయ్య,గోలి చెన్నకేశవులు,యసరాని శ్రీను,శ్రీరామోజు వెంకటాచారి,వెంకన్న,నర్సింహ,యాదయ్య,ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్,కుమారాచార్యులు, శివ స్వాములు,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి


**ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి**

మిర్యాలగూడ,మార్చి 08,( ప్రజా జ్యోతి ): మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి భత్తుల మాధవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని జనయేత్రీ ఫౌండేషన్. ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆమే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వంటింటికే పరిమితమైన మహిళ నేడు పురుషులతో పోటీ పడుతూ అన్ని




రంగాల్లో దూసుకుపోతుందన్నారు. అయినప్పటికీ తల్లిగా,చెల్లిగా, భార్య గా తన బాధ్యత పోషిస్తూనే సమాజాన్ని ముందుకు నడిపిస్తుందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సన్మానం చేశారు. సామాజిక సేవకుడిగా ఉన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గెలుపులో మహిళల భాగస్వామ్యం కీలకమన్నారు,తమకు అండగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతీ ఆడపడుచుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మునీర్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



భువనగిరి,మార్చ్ 8 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్మతుల్లా హుస్సేన్ ను భువనగిరి పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు,స్థానిక వివేరా హోటల్ వద్ద,స్వాగతం పలికి శాలువాలతో సన్మానించడం జరిగింది.

ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ ముస్లింల హక్కుల కోసం పోరాడాలని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంత మవుతున్న వక్ఫ్ బోర్డు భూములను పరిర క్షించాలని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు భూములు ఇష్టా రాజ్యంగా, అక్రమించుకున్నారని వాటిపైన విచారణ చేసి తిరిగి వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎవరైతే వక్ఫ్ భూములను,ఆక్రమయించి ఇల్లీగల్ గా నిర్మాణం చేపడుతారో,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అట్టి భూములను,స్వాధీనం చేసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి, వెంకటేశ్వర్లు,యువజన,కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు,ఎండి అవైస్ చిస్తీ,ఎండి మజర్ సయ్యద్ రషీద్,హుస్సేన్ ఎండి సలావుద్దీన్,ఎండి అత్తర్,ఎండి ఆబిద్ అలీ,ఎండి ఏజాజ్,వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,ఉపాధ్యక్షులుఇస్తి యాక్ అహ్మద్,మాజీ కౌన్సిలర్ ఎండి లైక్,అహ్మద్ ఎండీ సిరాజ్, ఎండీ గయాస్‌ఉద్దీన్ ఎండి సమీర్, ఎండి ఇంతియాజ్,ఎండి అజహర్, ఎండి జలీల్,తదితరులు పాల్గొన్నారు.

## మహాశివుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

హాలియా,మార్చి8(ప్రజా జ్యోతి) : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పీఏ పల్లి మండలంలోని పెద్దగట్టు గ్రామంలో హర హర మల్లయ్య స్వామి దేవాలయంలో



హాలియా మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి భవాని దంపతులు శుక్రవారం దర్శించుకుని మహాశివరాత్రి పర్వదిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు రాత్రి జాగరణ పూజలు అభిషేకాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని పరివర్తనను కలిగిస్తాయని వారు అన్నారు. భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటుక వెంకట్ రెడ్డి దంపతులు ఉన్నారు.

## శివరాత్రి సందర్భంగా కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

రాజాపేట, మార్చి 8 (ప్రజా జ్యోతి)శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా రాజపేట మండలంలోని అన్ని శైవ క్షేత్రాలు భక్తుల రద్దీతో కిటికీటలాడాయి. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు శ్రీ స్వామివారి దర్శనం చేసుకుని అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సింగారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం, చల్లూరు శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతీ దేవాలయం లలో శ్రీ స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కుర్రారం లోని శివపార్వతుల కల్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో బసవేశ్వర ఆలయం నిర్వహించినారు .బూరుగుపల్లి లోని ఆలయం రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం లలో, రఘునాథపురం లోని రామస్వామి గుట్ట పైన, బేగంపేటలోని శివాలయం ఇతర గ్రామాలలో ఆలయాల్లో పూజలు జరిగాయి.







## మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సందడి

చందంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి )సాగర్ నది ఒడ్డున నిర్మించిన పురాతన కాలం నాటి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయం కంబాలపల్లి సమీపంలో నిర్మించబడింది మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు అయితే ఈ పురాతన మల్లికార్జున స్వామి దేవాలయం చందంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామం సమీపంలో ఏడు కిలోమీటర్ల దూరంలో అతి పురాతమైన శ్రీ మల్లికార్జున స్వామి ఏలేశ్వరం మల్లయ్య దేవాలయాన్ని నిర్మించారు. ఈ శివాలయం నది ఒడ్డున ఉండటం చేత భక్తులకు వాతావరణం ఆమ్లాదకరంగా ఉంటుంది ఈ పురాతన శివాలయాన్ని సందర్శించడం వల్ల తమకు ఆ శివుని ఆశీస్సులు ఎప్పుడూ మా వెంట ఉంటాయని భక్తులు అంటున్నారు భక్తులు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుంచి కూడా ఈ శివాలయాన్ని సందర్శించుకుంటారు ఇక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని గుడి చైర్మన్ చంద్రవంక చిన్న రాములు తెలిపారు..

## శివనామ స్మరణలతో మారుమోగిన శివాలయాలు

**యతవాకిల్లలో బారులు తీరిన భక్తులు**



మఠంపల్లి మార్చి 08 ప్రజాజ్యోతి: మఠంపల్లి మండల యతావకిల్ల గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శివాలయం వద్ద భక్తుల కోలాహలం కనిపించింది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున భక్తులు శివాలయాలలో పూజల నిర్వహించారు. శివనామ స్మరణాలతో ఆలయాలు మారుమోగాయి. మహిళలు భారీ ఎత్తున ఆలయాలలో పూజలతో సందడి చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చి దేవాలయాలలో పూజలు చేస్తూ కిటకిటలాడారు. శంభో శివ శంభో, ఓం నమశ్శివాయ అంటూ భక్తులు నినాదాలు చేశారు. వ్యాపారికుల గ్రామంలో స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి పూజలు చేశారు. శివాలయం కమిటీ భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఆలయంలో హోమాలు,పూజలు కొనసాగాయి. ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాలు జరిగాయి. అనంతరం శివాలయం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన శిబిరం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ రాజు,బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కోలాహలం కృష్ణం రాజు,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటి పులి శ్రీను,గ్రామ కాంగ్రెస్ పార్టీ గడ్డం వీరయ్య, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




భువనగిరి,మార్చ్ 8 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్మతుల్లా హుస్సేన్ ను భువనగిరి పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు,స్థానిక వివేరా హోటల్ వద్ద,స్వాగతం పలికి శాలువాలతో సన్మానించడం జరిగింది.

ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ ముస్లింల హక్కుల కోసం పోరాడాలని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంత మవుతున్న వక్ఫ్ బోర్డు భూములను పరిర క్షించాలని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు భూములు ఇష్టా రాజ్యంగా, అక్రమించుకున్నారని వాటిపైన విచారణ చేసి తిరిగి వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని కోరారు.

సానుకూలంగా స్పందించిన వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎవరైతే వక్ఫ్ భూములను,ఆక్రమయించి ఇల్లీగల్ గా నిర్మాణం చేపడుతారో,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అట్టి భూములను,స్వాధీనం చేసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి, వెంకటేశ్వర్లు,యువజన,కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు,ఎండి అవైస్ చిస్తీ,ఎండి మజర్ సయ్యద్ రషీద్,హుస్సేన్ ఎండి సలావుద్దీన్,ఎండి అత్తర్,ఎండి ఆబిద్ అలీ,ఎండి ఏజాజ్,వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,ఉపాధ్యక్షులుఇస్తి యాక్ అహ్మద్,మాజీ కౌన్సిలర్ ఎండి లైక్,అహ్మద్ ఎండీ సిరాజ్, ఎండీ గయాస్‌ఉద్దీన్ ఎండి సమీర్, ఎండి ఇంతియాజ్,ఎండి అజహర్, ఎండి జలీల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

**ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ**

నార్కట్ పల్లి మార్చి 8( ప్రజా జ్యోతి): ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్క రు దైవభక్తిని అలవర్చుకోవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని కొలువైన ఆది దంపతులు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భక్తిభావనతో నడుచుకోవాలని, భక్తితో ఉంటే మంచి పనులు చేయాలనే ఆలోచనలు వస్తాయని తెలిపారు. నిత్యం భగవంతుడిని స్మరించడంతో ప్రతి ఒక్కరి జీవనం సుఖసంతోషాలతో వర్ధిలుతుందన్నారు. భగవంతుని ముందు అందరూ సమానమేనని, ప్రతీ ఒక్కరు ధర్మాన్ని కాపాడాలని కోరారు.





# ఘనంగా మహాశివరాత్రి పర్వదిన కార్యక్రమం

మునగాల మార్చి 8 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5:00 నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అనేక రకాల పూలతో స్వామివారిని అలంకరణ చేశారు. అనంతరం దేవాలయ కమిటీ వారు శివపార్వతుల కళ్యాణ కార్యక్రమాన్ని గ్రామ పురోహితులు వారణాసి బుచ్చి రామయ్య ,వారణాసి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వాసా శ్రీనివాస్ గ్రామ పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, కొప్పుల జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఉప్పుల జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి, మునగాల గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, జితేందర్ రెడ్డి, శేట్టిగిరి, బెజవాడ గోవర్ధన్, అక్కినపల్లి రవి, గుండు నాగేశ్వరరావు, మేడిపల్లి సతీష్, బొబ్బిలి శ్రీనివాసరెడ్డి, మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







# శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

## భక్తులతో కిక్కిరిసిన క్షేత్రాలు



మిర్యాలగూడ, మార్చి 08, ( ప్రజా జ్యోతి ): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేలాదిగా తరలివచ్చిన భక్తులతో దేవాలయాలు కిక్కిరిసిపోయాయి. శివనామస్మరణతో ఆలయాల పరిసరాలు మారుమ్రోగి పోయాయి... భక్తి పారవశ్యంతో తెల్లవారుజామునుండే భక్తులు ఆలయాల వద్దకు చేరుకొని... పుణ్యస్నానాలు ఆచరించారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని కృష్ణ – మూసి పవిత్ర నది సంఘమ క్షేత్రంగా విరాజిల్లుతున్న వాడపల్లిలో శివ కేశవులకు ప్రతీకగా వెలసిన శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి,శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాల వద్దకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వేకువజాము నుండి పుణ్యం అన్నది స్నానాలను ఆచరించి,స్వామి వార్ల మూలవిరాట్ ల దర్శనం కోసం క్యూ లైన్ లలో నిలుచున్నారు. ఆలయ కమిటీ వారు, అధికారులు భక్తులకు సకల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో నదిలో నీళ్ల తక్కువగా ఉండటంతో భక్తుల సౌకర్యం కోసం షవర్ లను ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు, ఉచిత అన్నప్రసాదాలు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేశారు. మరోవైపు అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణా తీరంలో వెలసి ఉన్న పంచారామ క్షేత్రం గా విరాజిల్లుతున్న బౌద్ధం పాడు వద్దకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆ క్షేత్రాలలో భక్తుల జాగరణ కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలను, వసతులను ఏర్పాటు చేశారు.

ప్రముఖుల సందర్శన:– మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ), రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లు వాడపల్లి క్షేత్రానికి చేరుకొని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారికి సాదరంగా స్వాగతం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సత్కరించారు.సత్రశాల,వాడపల్లి క్షేత్రాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ దంపతులుహాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు వాడపల్లి క్షేత్రానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగాగ్రామాలలోని ఆలయాలలో భక్తులు పోటెత్తారు. ఆధ్యాత్మిక శోభతో గ్రామాల్లో వాతావరణం కనిపించింది.



## సింధు కేబుల్ నెట్వర్క్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ఈ కార్యక్రమంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు సింధు కేబుల్ నెట్వర్క్ యజమాని జితేందర్ రెడ్డి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోలాటం

మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం దగ్గర కోలాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మునగాల మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుప్పుల జైపాల్ రెడ్డి తో పాటు వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ఎలక నరేందర్ రెడ్డి, ఉప్పుల జానకి రెడ్డి, రామిరెడ్డి, సెట్టిగిరి, మండవ శ్రీనివాస్, దేవినేని నాగేశ్వరరావు,అక్కినపల్లి రవి, గుండు నాగేశ్వరరావు, మేడేపల్లి సతీష్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మండల వ్యాప్తంగా శివాలయాల్లో పోటెత్తిన భక్తులు**
**శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు**
**నామవరం గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు: మాజీ ఎమ్మెల్యే చందర్ రావు**

మోతె మార్చి 8( ప్రజాజ్యోతి): ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని మూడు కన్నుల ముక్కంటి శివుడు దీవించాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని నామవరం గ్రామంలోని



శివాలయానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకొని అభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను సాల్వతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. శివరాత్రి పర్వదినం రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సైతం రావడం చాలా సంతోషమని తెలిపారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. ఇప్పటికే మహిళలకు కొన్ని హామీల నెరవేర్చమని మార్చి 11వ తారీఖున భద్రాద్రి రామయ్య పాదాల దగ్గర మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయబోతున్నామని ప్రతి మహిళకు ఆర్థిక పరిపుష్టి కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులిదయ్య గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా మాతంగి జోజి



మఠంపల్లి మార్చి 08 ప్రజాజ్యోతి: మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన మాతంగి జోజి ను మఠంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించినానని ఒక ప్రకటనలో తెలిపారు.భారీ నీటి నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అమరారపు శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ మున్సిపాలిటీ చైర్మన్ గెల్లి అర్చన రవి,మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు,చిలక గురవయ్య,మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు,హుజూర్నగర్ మున్సిపాలిటీ ఫోర్ లీడర్ కస్తాల శ్రావణ్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ అంజనపల్లి సుదర్శన్,ఎస్సీ సెల్ హుజూర్నగర్ టౌన్ అధ్యక్షులు కష్టాల సైదులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ ఎక్స్ జెడ్పిటిసి సింగారపు సైదులు,కాంగ్రెస్ పార్టీ లీడర్ యువ నాయకుడు గంగసాని ఎల్లారెడ్డి,మాజీ ఎక్స్ సర్పంచ్ పిచ్చి రెడ్డి,మాజీ ఎంపీటీసీ మేడి సామిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరవారపు ప్రవీణ్ కుమార్,రావూరి విజయభాస్కర్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,మాతంగి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



నడిగూడెం, మార్చి 8, ప్రజా జ్యోతి: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమంను జడ్పిటిసి, జిల్లా పరిషత్ సోషల్ వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ బాణాల కవిత నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు విజయ రామారావు, గుండు లింగరాజు,జులూరు వీరాచారి, రాజాచారి, నాగ బ్రహ్మాచారి, ఎలుగూరి నాగరాజు, యూత్ నాయకులు గుండు మహేందర్, కిరణ్, దున్న రాజు, వినయ్, ఎలుగూరి సతీష్,తదితరులు పాల్గొన్నారు...

# శివరాత్రి రోజున బయట పడిన శివలింగం

గరిడేపల్లి మార్చి 08(ప్రజా జ్యోతి): మహ శివరాత్రి రోజున మహా శివుడు శివలింగంగా ఉద్భవించాడని పురాణాల్లో చెబుతుంటారు. కానీ నిజంగా మహా శివరాత్రి రోజున శివలింగం వెలిసిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని సర్వారం గ్రామ శివారులో ఉన్న నల్ల గుట్ట వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పగిడి దుర్గయ్య – కోటమ్మ ల కుమారుడు పగిడి గోపి (26) 12సంవత్సరాల నుంచి మాంసాహారాలు మానేసి శివ పూజ చేస్తున్నాడు. కాగా అతనికి నాలుగు సంవత్సరాల క్రితం నుంచి శివుడు కలలో కనిపించి గుట్ట మీద వెలిశానని చెబుతుండడంతో గోపి తన తల్లితండ్రులను అడగగా మన గ్రామం ప్రక్కన ఉన్న లింగగిరి లో ఐతే శివుడు, నరసింహాస్వామి ఆలయాలు ఉన్నాయని అన్నారు. దీంతో గోపి తనేమీ పట్టించుకోకపోవడం తో ఒళ్ళు, కాళ్ళ మంటలు వస్తుండడంతో సూర్యాపేట ప్రక్కన గల ఓ గ్రామానికి చెందిన గంగమ్మ దేవాలయం లో అడిగి చూడగా ఇదంతా శివుని మాయ అని, మీ గ్రామ సమీపంలోని గుట్ట వద్ద వెలిశానని చెప్పారు. దానికి గోపి బదులిస్తూ నేను చదువుకున్నావాడినని, నేను ఇప్పుడు వెలికితీస్తే



ఇతనికి ఉద్యోగం లేక ఇలాంటివి చేస్తున్నాడని ప్రజలు చర్చించుకుంటారని,నాకు ఏదైనా ఉద్యోగం వస్తే మీ వెలిసిన దగ్గరకు వచ్చి మిమ్మల్ని వెలికితీస్తానని చెప్పాడు. కాగా ఇటీవల ప్రకటించిన గురుకుల ఫలితాలలో టీజీటీ ఉద్యోగం వచ్చింది. గురువారం ఉదయం నుంచి గోపి జ్వరం తో బాధ పడుతూ పడుకోగా కలలో మధ్యాహ్నం సమయంలో ఆవు నా మీద దూకుతున్నట్లు, నీకు తినడానికి అన్ని ఇచ్చాను నాకేమి ఇవ్వవా అని అడగడం తో నాకు జ్వరం తగ్గి మంచిగా ఐతే మీ వెలిసిన దగ్గరకు వస్తా అని మనసులో మొక్కుకొని పడుకున్నాడు. ఉదయం వరకు



జ్వరం తగ్గడం తో ఆ గుట్ట వైపు వెళ్లి చూడగా సూర్యకిరణాలు చెట్ల మధ్య నుంచి బండ క్రింద పడుతుండడం తో అక్కడకు వెళ్లి చూడగా ఆ ప్రాంతంలో నల్లగా వస్తువు కనిపించింది. ఇది ఏంటి అని బండ క్రింద ఉన్న పుట్టను కొంత పెకిలించి చూడగా శివలింగం బయట పడింది.వెంటనే గోపి దానిని ఫోటో తీసి సర్వారం గ్రామంలోని కొంత మందికి,గ్రామ పూజారి కి, కీతవారిగూడెం గ్రామ శివాలయ పూజారికి పంపగా అది బ్రహ్మ సూత్రం కలిగిన శివలింగం అని తెలిపారన్నారు . కాగా మహ శివరాత్రి రోజున శివలింగం వెలిసిన విషయం ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహిస్తున్నారు.

## మహాశివరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తిరుమలగిరి మార్చి 8 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామం లో శుక్రవారం నాడు మహ శివరాత్రి సందర్భంగా శ్రీశ్రీ రాలింగస్వామి , శ్రీ శ్రీ స్వయంభు మహాదేవరాలింగ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తుంగతుర్తి శాసనసభ్యులుమందుల సామెల్ . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు పూజారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని శివునికి అభిషేకం చేశారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే శివరాత్రి కార్యక్రమం ప్రజలందరూ ఈ సంవత్సరం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు రైతులు ప్రజలు పాడిపంటలతో తమ పంటచేలు కళకళలాడాలని ఆయన అన్నారు ,దేవాలయ అభివృద్ధికి తాను తన వంతుగా కృషి చేస్తానని అని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాలకవర్గ సభ్యులతో పాటు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ జుమ్మీలాల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ దాచేపల్లి వెంకన్న కందుకూరి లక్ష్మయ్య తో పాటు రాము గౌడ్ వీరేష్ దాచేపల్లి వీరశేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాగులపహాడ్‌లో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

### పరమశివుని దయతో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలి- రాంరెడ్డి దామోదర్ రెడ్డి

పెన్ పహాడ్ మండలం మార్చి 8(ప్రజా జ్యోతి): పరమేశ్వరునికి ప్రీతికరమైన మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా శివ భక్తులు తెల్లవారుజాము నుండే శివాలయాలలో పోటెత్తారు. పెన్ పహాడ్ మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వర దేవస్థానంలో కాకతీయుల కాలం నాటి శివాలయంలో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న జాతరలో భాగంగా శుక్రవారం మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి , వారి తనయుడు సర్వోత్తమరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దైవ అనుగ్రహం పొంది భక్తి భావంతో ముందుకు సాగాలని అన్నారు. పార్వతి పరమేశ్వరుల అనుగ్రహం దీవెనలు ప్రజలపై ఉండి భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు పాల్గొని వాలీబాల్ క్రీడను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి ప్రవీణ్ రెడ్డి.దేవాలయ ఉత్సవకమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్ రెడ్డి, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య, ఏపూరి నగేష్, ఏదుళ్ళ రామ్ రెడ్డి, కుర్రి శ్రీనివాస్ ,నంద్యల హరీష్ రెడ్డి ,మీసాల నాగయ్య, సంకరమద్ది దామోదర్ రెడ్డి, పోగుల జానయ్య గౌడ్ పుల్లారెడ్డి నగేష్ హరీష్ రెడ్డి ఉత్సవ కమిటీ మెంబర్స్ వివిధ గ్రామాల భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిరుమలగిరి మార్చి 8 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలం తాటిపాముల శివారు బిక్కేరు వాగు నుండి తిరుమలగిరి మండలంకు అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను తాటిపాముల గ్రామ శివారులో పోలీసులు పట్టుకొని ట్రాక్టర్ ఓనర్ ననుబాల యాదగిరి తండ్రి లింగయ్య మరియు డ్రైవర్ ననుబాల హరీష్ లపై పోలీసులు కేసు నమోదు చేశారు అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు



## మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కోవాలి

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 08 (ప్రజాజ్యోతి): మహిళలందరూ కలిసి కలిసికట్టుగా ఉండి మహిళలపై జరుగుతున్న అన్యాయాలు గాని అక్రమాలను ఎదుర్కోవాలి అని కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మండల మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవ రెడ్డి అధ్యక్షతన పలువురు మహిళలను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మమత మాట్లాడు తూ నేటి మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానం గా రాణిస్తున్నారు రానున్న కాలంలో మహిళలు ఇంకా ముందు అడుగు వేసి దృఢ సంకల్పంతో అన్ని రంగాలలో పురుషులకు దీటుగా పనులు చేయాలని అన్ని రంగాలలో ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు శ్రీశై లం లింగస్వామి మహిళ పోచంపల్లి టౌన్ అధ్యక్షులు మెరుగు శశికళ వారాల కృష్ణవేణి ఇందిరమ్మ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 08(ప్రజాజ్యోతి):శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఓ తో కలిసి సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం మార్చి 12వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు జరగనున్న మహిళా సదస్సు కు సూర్యాపేట జిల్లా నుండి 49 బస్సులలో ఎస్ హెచ్ జి సభ్యుల ను తరలించనున్నట్లు,అర్బన్ ప్రాంతాలలో మెప్మా ద్వారా,రూరల్ ప్రాంతాలలో డిఆర్డిఓ ద్వారా 2500 మందిని తరలించనున్నట్లు దీనికి సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.హైదరాబాదు నుండి చీఫ్ సెక్రటరీ శాంతకుమారి టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ నందు సాయంత్రం ఐదు గంటలకు జరగబోయే మహిళా సదస్సు కార్యక్రమానికి వెళ్ళు మహిళల సభ్యుల కు భోజనం స్నాక్స్ ఏర్పాట్లు చేయాలని ప్రతి బస్సులో ఒక పోలీస్ అధికారి ఉండేటట్లుగా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన రాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇన్చార్జి పిడి రేణుక డి పి ఎం లక్ష్మీనారాయణ ఆర్టీసీ డిఎం తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది

**సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్**



గరిడేపల్లి మార్చి 08(ప్రజా జ్యోతి): ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో జిలకర పెంటయ్య అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇతర జిల్లాలో వలసలకు పోతున్నారని,కార్మికులకు ఉపాధి హామీ పనులు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు పొట్టకూటి కోసం ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయటం కోసం కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడికి 200 రోజులు పని కల్పించి రోజువారి వేతనం 600 రూపాయలు ఇస్తు వారానికి ఒకసారి బిల్లులు చెల్లించాలని అన్నారు. పేరుకు సాగర్ ఎడమ కాలువ ఉన్నప్పటికీ బోర్లు, బావుల కింద రైతులు నాట్లు వేసి నీళ్లు రాక ఎండిపోయి అప్పుల బాధలో ఉన్నారన్నారు. అరకొర పండిన పొలాలను కూడా కోత మిషన్ ద్వారా కోపించడం వలన వ్యవసాయ కూలీలు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని అన్నారు. ఉపాధి హామీ పనులను ప్రారంభించి ఆపాలని వెంటనే కూలీల వలసలను ఆపి కేరళ తమిళనాడు రాష్ట్రంలో ఇస్తున్నట్టుగా రోజువారి కూలీ 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులు లేని కూలీలందరకు జాబు కార్డు ఇవ్వాలని కోరారు. బడుగు బలహీన వర్గాల కోసం మహాత్మా గాంధీ పేరుతో ఏర్పడ్డ ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం క్రమేపీ నిధులు తగ్గిస్తూ కుట్రలు పన్ని ఎత్తివేయడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాగవెల్లి,ముత్యాలమ్మ, కోటయ్య,సరోజనమ్మ,పోలేపల్లి లచ్చయ్య,చినపగు మంగమ్మ, మల్లమ్మ,జి పెంటయ్య, సిరపంగు కనకయ్య,నాగేష్, సునీత,సైదమ్మ,రేవూరి రమణ, నాగరాజు,మార్కపుడి వీరస్వామి,పెడపొంగు సరోజన రేవూరి శీను తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం





యాదాద్రి(వలిగొండ) మార్చి08 (ప్రజాజ్యోతి న్యూస్): మండల పరిధిలోని సంగెం,ప్రొద్దుటూరు,వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, రెడ్లరేపాక, పహిల్వాన్ పురం,పులిగిల్ల,గోకారం,కంచనపల్లి గ్రామాలలో శుక్రవారం శివ పార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శివపార్వతుల కళ్యాణం కనులపండువగా జరిగింది. ఆయా గ్రామాల ఆలయాలలో స్వామి వారి కళ్యాణోత్సవంలో ఎంపిపి నూతి రమేష్ రాజు వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాలనర్సింహ ఇందూరు విద్యాసంస్థల అధినేత రేపాక ప్రదీప్ రెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి పురాతన ఆలయాల అభివృద్ధి చైర్మన్ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి ఏసిపి పడాల అశోక్ మత్స్యగిరి గుట్ట కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు ఎంపిటిసి నోముల మల్లేష్ యాదవ్ ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెలిమినేటి జంగారెడ్డి మాజీ సర్పంచులు కీసర రాంరెడ్డి,కాసుల కృష్ణ నాయకులు బద్దం సంజీవరెడ్డి,మంద నర్సింహ,పచ్చిమట్ల మల్లేష్ గౌడ్,ఆలయాల చైర్మన్లు వెల్దుర్తి గిరీధరాచారి,జంగం శంకరయ్య,దేశబోయిన సూర్యనారాయణ యాదవ్,శ్యామల సాయి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరి ఆరోగ్యానికి శ్రేష్టం

కోదాడ టౌన్ మార్చి 8 ( ప్రజా జ్యోతి): ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు సురేష్ జకోటియా పేర్కొన్నారు. మహాశివరాత్రి మహిళా దినోత్సవాలను పురస్కరించుకొని వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో భక్తులకు ఆమ్లా జ్యూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జకోటియా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలన్నారు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు ఆమ్లా జ్యూస్ వల్ల విటమిన్ సి లభ్యామవుతుందని మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉపశమనాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇ మ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర ట్రెజరర్ గుడిగుంట్ల నాగ అఖిల్ ఓరుగంటి నిఖిల్ భరత్ ఇమ్మడి రమేష్ గరినే శ్రీధర్ వంగవీటి శ్రీనివాసరావు దివ్వెల రామారావు తదితరులు పాల్గొన్నారు



# దేశంలో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం

**దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేము**
**సమాచార హక్కు చట్టం నిర్వీర్యం చేసే వారిపై ఉద్యమిద్దాం**
**కాంగ్రెస్ తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది**
**లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు...**
**దేశ అభివృద్ధికి మలుపు**
**డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు**



కోదాడ టౌను మార్చి 8 (ప్రజాజ్యోతి): రాబోయే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చారిత్రాత్మక అవసరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో సోనియా గాంధీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, గృహహింస చట్టం, పోక్సో చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. కానీ నేటి పాలకులు ఆ చట్టాలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ లోకసభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరు పోటీ చేసినా, అతన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కోదాడలో సమాచార హక్కు చట్టంపై భారీ స్థాయిలో సభను నిర్వహించి ఆ సభకు జిల్లా మంత్రులతో, పాటు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని ఆహ్వానిస్తామని ఆయన తెలిపారు.



# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**పోచంపల్లిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు**

**మండల వ్యాప్తంగా శివాలయాల్లో పోటెత్తిన భక్తులు**





భూదాన్ పోచంపల్లి, మార్చి 08 (ప్రజాజ్యోతి): మహాశివరాత్రిని పురస్కరించుకొని శివాలయాలను విద్యుత్ అలంకరణతో ఆలయ కమిటీలు ముస్తాబు చేశారు. భూదాన్ పోచంపల్లి మండలంతో పాటు గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శివాలయలకు భక్తులు పోటెత్తడంతో శివనామస్మరణతో ఆలయాలు పరిసర ప్రాంతాలు మారుమోగుతూ మహాశివరాత్రి ఉత్సవ శోభతో కళకళలాడాయి. తెల్లవారుజాము నుంచి ఆలయాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని అతిపురాతన శ్రీ బసవ లింగేశ్వర స్వామి శివాలయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం శ్రీ నల్ల విరభద్రేశ్వర స్వామి ఆలయం శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళలు భారీ ఎత్తున ఆలయాలలో పూజలతో సందడి చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చి దేవాలయాలలో పూజలు చేస్తూ శంభో శివ శంభో, ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగింది.

# రాజపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం కార్యక్రమం



రాజపేట మార్చి 8 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రము లో ఘనంగా మహిళ అంతర్జాతీయ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రేస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ ,మాజీ మార్కెట్ కమిటీ చెర్మాన్ కాలే సుమలత, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగరం రేణుక ,యం.పి.పి. బాలమని, యం.పి.టి.సి. బొద్దులమౌనిక, యం.పి.డి.ఓ. కార్యక్రమంలో పాల్గొని మహిళలను సన్మానించారు ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యక్షురాలు ఠాగూర్ విజయా బాయి ,గువ్వలలక్ష్మీ, బడే ఉపేంద్ర, పుప్పాలపద్మ ,గంపలమనెమ్మ, భూక్య మంజుల, కె లక్ష్మీ అరుణ ,సుజాత ప్రమీల ,కె ఎల్లమ్మ, నాగపూరి సంతోష, వగల పులమ్మ తదితరులు . పాల్గొన్నారు